# తొలి అక్షరం పత్రికకు
# చారిత్రక గుర్తింపు

- పత్రికా రంగంలో నూతన అధ్యాయం
- చీఫ్ ఎడిటర్ పస్తం సైదులుకు హృదయపూర్వక శుభాకాంక్షలు
- మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తనయుడు పీవీ ప్రభాకర్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూలై9:** పత్రికా రంగంలో 'తొలి అక్షరం' సరికొత్త చరిత్రను లిఖించిందని పీవీ నరసింహారావు తనయుడు పీవీ ప్రభాకర్ రావు కొనియాడారు.సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కేంద్ర ప్రభుత్వ అధికార సంస్థ అయిన ఆర్ఎన్ఐ (రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్‌పేపర్స్ ఫర్ ఇండియా) నుండి తొలి అక్షరం పత్రికకు అధికారిక గుర్తింపు లభించింది.తొలిసారిగా తెలుగు, హిందీ, ఇంగ్లీష్ అనే మూడు భాషల్లో పేపర్ ప్రచురణకు తొలి అక్షరం పత్రిక అనుమతి పొందడం పత్రికా రంగంలోనే ఓ గౌరవనీయమైన,అరుదైన మైలురాయిగా నిలుస్తుంది.ఈ చారిత్రక గుర్తింపుతో, 'తొలి అక్షరం' ఇప్పుడు 'ఈనాడు', 'సాక్షి', 'ఆంధ్రజ్యోతి', 'ఆంధ్రప్రభ' వంటి సుప్రసిద్ధ దినపత్రికల సరసన నిలిచేందుకు మార్గం సుగమం చేసుకుంది.నిరంతరం ప్రజల ముందుకు ప్రతిరోజూ పత్రికను అందుబాటులోకి తీసుకురావడానికి లభించిన ఈ అనుమతి తొలి అక్షరం వ్యవస్థాపకులు,చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు దూరదృష్టికి, నిరంతర కృషికి నిలువెత్తు నిదర్శనం.చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు తన తొలి అక్షరం పత్రికకి మూడు భాషలలో పత్రికను ముద్రించడానికి అనుమతి పొందడం నిజంగా ప్రశంసనీయం.ఇది కేవలం ఒక వ్యక్తిగత విజయంగా కాకుండా, సమాజానికి ఆదర్శంగా నిలుస్తుంది.పత్రిక ద్వారా సమగ్ర,బహుభాషా వార్తా సేవలను అందించడంలో ప్రజలకు,రాజకీయ నాయకులకు,ప్రజాప్రతినిధులకు అన్ని వర్గాల వారికి అందుబాటులో చేరువైతు ఉన్న అంకితభావాన్ని ఈ విజయం స్పష్టం చేస్తుంది.తొలి అక్షరం బృందానికి ఈ సందర్భంగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నన్ను.త్వరలోనే ఈ పత్రిక రోజువారీగా ప్రజలలో విశ్వాసాన్ని పెంపొందించుకుని, విశేష అభిమానాన్ని పొందాలని ఆశిస్తున్నాం.పత్రికా స్వేచ్ఛకు, బహుభాషా జర్నలిజానికి ఇది గొప్ప ప్రోత్సాహాన్ని ఇస్తుందని విశ్వసిస్తున్నాం. మరోసారి, మా సంపూర్ణ మద్దతుతో తొలి అక్షరం పత్రికకు హృదయపూర్వక శుభాకాంక్షలు.